కౌంటింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు

పెద్దపల్లి, మే27: లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని సీఈవో రాజీవ్ కుమార్ అధికారులకు సూచించారు. కౌంటింగ్ నిర్వహణ, సన్నద్ధతపై న్యూ ఢిల్లీ నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్, పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్ ఖాన్ హాజరయ్యారు. ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ప్రకటించే కౌంటింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు ప్రత్యేక కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్ కు ఈవీఎంల తరలింపునకు అవసరమైన మేర సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ విధులు నిర్వహించే వారికి సమగ్రంగా శిక్షణ అందించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక టేబుల్ ఏర్పాటు చేయాలని, వీవీ ప్యాట్ లెక్కింపు కు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరగాలని ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు లేకుండా నిర్వహించాలన్నారు. వీసీలో ఎన్నికల డీటీ ప్రవీణ్, అధికారులు పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్

ధరణి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం

మాట్లాడుతున్న ఆర్డీవో

రామగిరి, మే 27: ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని మంథని ఆర్డీవో హనుమా నాయక్ తెలిపారు. రామగిరి తహసీల్దార్ కార్యాలయాన్ని సోమ వారం తనిఖీ చేశారు. అనంతరం ధరణిపై సమీక్ష నిర్వహించారు. మంథని మండలం లో 95 దరఖాస్తులు, రామగిరి 10, కమాన్‌పూర్‌లో 30, ముత్తారంలో 6 దరఖాస్తు లు పెండింగ్‌లో ఉండగా, వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. నాలా విత్ ఔట్ పీపీబీటీఎం-33, పాస్‌బుక్ కరెక్షన్, పేరు మార్పులు, కోర్టు కేసులు ఆర్డీవో పరిధిలోకి వచ్చాయని, గ్రీవెన్స్ ల్యాండ్ మ్యాట ర్స్ తహసీల్దార్ పరిధిలోకి చేర్చారని చెప్పా రు. జాతీయ రహదారి భూసేకరణపై రివ్యూ చేశారు. కుల, నివాస సర్టిఫికెట్లు ఎప్పటికప్పుడు విచారణ జరిపి జారీ చేయాలని ఆర్డీవో సూచించారు. మైనింగ్, మట్టి తరలింపుపై నిఘా ఉందన్నారు. సమావేశంలో తహసీల్దార్ రామచందర్ రావు, సీనియర్ అసిస్టెంట్ పొనగంటి సంపత్, ఆర్ఐ రాజబాబు, నిహారిక తదితరులున్నారు.

త్యాగమూర్తి రమాబాయి అంబేద్కర్

నివాళులర్పిస్తున్న నాయకులు

కోల్‌సిటీ, మే 27: భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సతీమణి రమాబాయి త్యాగమూర్తి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని అంబేద్కర్ భవన్‌లో రమాబాయి 89వ వర్ధంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ట్రస్టు చైర్మన్ నాతరి రాయమ ల్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ గాదం విజయ, హైకోర్టు న్యా యవాది గొర్రె రమేశ్, నాయకులు పులి మోహన్, బొంకూరి మధు, కొంకటి లక్ష్మణ్, మైస రాజేశ్, మంతెన లింగయ్య, ఇరుగురాల కిష్టయ్య, దుబాసి బొంద య్య, మేకల తిరుమల,ఆకునూరి బాలంకస్, యోగ గురూజీ సుధాజీ, కనుకుంట్ల సమ్మ య్య, నీరటి శంకర్, పెరిక రవి, రామస్వా మి, కాసిపేట పోచం, పర్వతాలు, పవన్‌కుమార్, రవికుమార్, రామస్వామి ఉన్నారు.

నేత్ర, అవయవదానం పై అపోహలు వీడాలి


ప్రశంసా పత్రం అందజేస్తున్న ఫౌండేషన్ నాయకులు

ఓదెల, మే 27: మరణించిన తర్వాత శరీర భాగాలు వృథాగా మట్టిలో కలిసిపోవడం కన్న బతికున్న వారికి ఉపయోగపడే అవయదానంపై ప్రజల్లో ఉన్న అపోహాలు తొలగాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్ పేర్కొన్నారు. ఓదెలకు చెందిన వృద్ధురాలు తాటికొండ లక్ష్మి మృతి చెందగా, కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలు దానం చేశారు. సదాశయ ఫౌండేషన్ ఓదెలలోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ సోమవారం సంస్మరణ సభ నిర్వహించి ఆ కుటుంబాన్ని అభినందించారు. ఈ సందర్భంగా శ్రవణ్‌కుమార్ మాట్లాడారు. నేత్ర, అవయదానంపై ప్రజల్లో మూఢనమ్మకాలను వీడి మరణించిన తర్వాత కూడా ఉపయోగపడే అవయవాలను దానం చేయాలని కోరారు. ఇందుకు ఓదెల గ్రామం ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. అనేక గ్రామాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇక్కడ ఎవరు చనిపోయిన నేత్రాలను దానం చేస్తూ వస్తున్నట్లు తెలిపారు. మృతురాలు కుటుంబీకులు చీకట్ల మొండయ్య- అనసూయలకు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సదాశయ ఫౌండేషన్ నాయకులు కోంద్ర వేణు, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, అల్లం సతీశ్, క్యాతం వెంకటేశ్వర్లు, బాలసాని సంతోష్, మల్లేశం, భారత్ గ్యాస్ డీలర్ క్యాతం సత్యనారాయణ, నవీన్, వినోద్, క్యాతం ప్రసాద్, మధు పాల్గొన్నారు.

'యాజమాన్యం నిర్లక్ష్యమే'

గోదావరిఖని, మే 27 : సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే నాగరాజు మృతి చెందాడని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. జీడీకే-11ఏ గని కార్మికుడు రాసపల్లి నాగరాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గనిపై అధికారులను ప్రశ్నించిన సందర్భంలో వారంలోగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కార్మికులు విధులకు హాజరయ్యారు. చాలా రోజులుగా రోడ్డు మీద ఆగి ఉన్న లారీలతో కార్మికులు ప్రమాదాలకు గురై చనిపోతున్నా రని తెలిపారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు నూనె కొమురయ్య, వడ్డెపల్లి శంకర్, నారాయణ, మారుతి ఉన్నారు.

గుట్కా అమ్మితే చర్యలు

తనిఖీలు చేస్తున్న పోలీసులు

మంథని, మే 27: ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లు అమ్మితే చర్యలు తీసుకుంటామని మంథని ఎస్ఐ అప్పని వెంకటకృష్ణ హెచ్చరించారు. మంథనిలో పలు షాపుల్లో సోమవారం తనిఖీలు చేసి పెద్ద మొత్తంలో నిషేధిత గుట్కాప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 2లక్షలపైన ఉంటుందని తెలిపారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిషేదిచిన గుట్కాలను ఎవరైనా విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చేయూత

జూలపల్లి, మే 27 : అబ్బాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద మహిళకు 'కొలుముల దామోదర్' స్వచ్ఛంద సేవా సంస్థ చేయూత నిచ్చింది. ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సంస్థ వ్యవ స్థాపకుడు, ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ పెద్ది సుగుణమ్మ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని స్పందించారు. సంస్థ సభ్యుల ద్వారా సోమవారం దాదాపు రూ. 6 వేల విలువైన వంట గ్యాస్ పొయ్యి, ఇతర సామగ్రి అందించి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సుగుణమ్మ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ నాయకులు కొమ్మ రాజే శం, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, గన్ను రాజిరెడ్డి, జక్క ని మల్లేశం, కత్తెర్ల కొమురయ్య, కంబళ్ల అశోక్, గాండ్ల చంద్రయ్య, దామ రవి, భూమల్ల మల్లేశం పాల్గొన్నారు. తేలుకుంటకు చెందిన పూరెల్ల లచ్చయ్య ఇటీవల మృతి చెందాడు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా రూ. ఐదు వేలు అందించారు. ఇక్కడ నాయకులు చొప్పరి శేఖర్, చిగురు రవీందర్‌రెడ్డి, మడ్డి శ్రీనివాస్, నల్లాల స్వామి, నేవూరి మల్లేశం, నేవూరి సతీశ్, అడ్డగుంట నర్సయ్య పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలను అరికడదాం

- రైతులకు అండగా నిలవాలి
- గోదావరిఖని ఏసీపీ రమేశ్

మంథని రూరల్ : మాట్లాడుతున్న ఏసీపీ రమేశ్

మంథని రూరల్, మే 27: కల్తీ విత్తనాలను నిరోధించి, రైతులకు అండగా నిలవాలని.. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గోదారిఖని ఏసీపీ మడత రమేశ్ అన్నారు. నకిలీ విత్తనాల నియంత్రణకు మండలంలోని సూరయ్యపల్లి పంచాయతీ పరిధిలోని బీస్ బంకెట్ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంథని, రామగిరి, ముత్తారం మండలాలకు చెందిన ఫెర్టిలైజర్స్ దుకాణాల నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. రైతులు పంటల సాగుకు వాడే విత్తనాలను ఎవరైనా కల్తీ చేసినా, నాసిరకం విత్తనాలను అంటగట్టిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు ప్రతి ఒక్క వ్యాపారి వెన్నుదన్నుగా నిలిచి అండగా ఉండాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వం హెచ్‌డీ రకం విత్తనాలను నిషేధించినట్లు చెప్పారు. ఎవరైనా కల్తీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్టు పెడుతామని హెచ్చరించారు. మంథని ఏడీఏ మురళి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు ఏ వెంకటకృష్ణ, రాణి, సందీప్ కుమార్, దివ్య, ఏవోలు శ్రీకాంత్, మెహన్, ఫెర్టిలైజర్స్ షాపుల నిర్వాహకులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

కాల్వశ్రీరాంపూర్, మే27: నకిలీ విత్తనాలు , నకిలీ పురుగుమందులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఓంకార్ యాదవ్, ఏవో నాగార్జున హెచ్చరించారు. మండలంలోని పలు దుకాణాల్లో తనిఖీలు చేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలని దుకాణదారులకు సూచించారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రశీదు రైతులకు ఇవ్వాలన్నారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

ముత్తారం, మే 27: వానకాలం పంటల సాగులో విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని మైదంబండ క్లస్టర్ ఏఈఓ హారిక సూచించారు. విత్తనాలు కొనుగోలుపై హరిపురం, పోతారంలో రైతులకు ఆమె అవగాహన కల్పించారు. విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో రశీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పంట దిగుబడి వచ్చే వరకు పంటకాలం పూర్తయ్యే వరకు రశీదు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలన్నారు. వరిలో కొయ్యకాళ్లను కాల్చకుండా నీరు వేసి మూడు బస్తాల ఎస్ఎస్‌పీ వేస్తే కొయ్యకాళ్లు మురిగి భూసారం పెరుగుతుందన్నారు. ఇక్కడ మాజీ సర్పంచ్‌లు వేల్పూరి సంపత్ రావు, నెత్తేట్ల మహేందర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

కమాన్‌పూర్, మే 27: విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపైమండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వి రైతులకు అవగాహన కల్పించారు. ఏవో బండి ప్రమోద్ రొంపికుంట పంచాయతీ వద్ద మాట్లాడారు. రైతులు అధీకృత డీలర్ల వద్దనే విత్తనాలు కొనాలని సూచించారు. కొనుగోలు సమయంలో కచ్చితంగా రసీదులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి సురేశ్ నాయక్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ముత్తారం : మాట్లాడుతున్న ఏఈవో

కాల్వశ్రీరాంపూర్: తనిఖీలు చేస్తున్న ఎస్ఐ, ఏవో

కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన నీరందించండి

- జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్
- సెంటినరీకాలనీ ఫిల్టర్ బెడ్ పరిశీలన

ఫిల్టర్ బెడ్‌ను పరిశీలిస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

రామగిరి, మే 27 : ఆర్జీ - 3 డివిజన్ లోని సెంటినరీకాలనీలో కార్మిక కుటంబాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సింగరేణి అధికారులకు సూచించారు. సోమవారం కార్మికులతో కలిసి సెంటినరీకాలనీలోని ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించారు. వారం నుంచి తమకు కలుషిత నీరు సరఫరా అవుతుందని కార్మికులు కార్మికులు ఆయనకు విన్నవించారు. జడ్పీ చైర్మన్ వెంటనే స్పందించి ఫిల్టర్‌బెడ్‌ను పరిశీలించారు. ఫిల్టర్ బెడ్ మురి కి గుంతగా మారి ఉండడాన్ని చూసి మురికి నీళ్లను ఎలా సరఫరా చేస్తారని సింగరేణి అధికారులపై మండి పడ్డారు. కార్మికులకు నీటి సరఫరా చేసే ఫిల్టర్ బెడ్‌ను శుద్ధి చేయని పక్షంలో కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావుతో ఫోన్లో మాట్లాడారు. ఇక్కడి కార్మికులకు శుద్ధజలం అందించాలని, అవసరమైతే మిషన్ భగీరథ నీటిని సరాఫరా చే యాలని సూచించారు. అందుకు తగిన కార్యచరణ పూర్తి చేయాల్సిన బాధ్యత చేపట్టాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్, కాపురబోయిన భాస్కర్, కుమార్ యాదవ్, అల్లం తిరుపతి, కాసిపేట వెంకటస్వామి, సైండ్ల సత్యనారాయణ, దేవ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, రవి శంకర్, కొండవేన ప్రభాకర్, సుధాకర్, కేశవరావు, ఆసం తిరుపతి తదితరులు ఉన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు

మంథని రూరల్, మే 27: విలోచవరంలో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ పర్వతాల మల్లికార్జున స్వామి, రామాలయం, సాయిబాబా దేవాలయం నిర్మించి 41రోజులు పూర్తయిన సందర్భంగా గ్రామస్తులు ఆలయాల్లో పెద్ద ఎత్తున పూజలు చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు జడ్పీ చైర్మన్‌ను సన్మానించారు. ఉప్పట్లలో కాసిపేట రాజలింగు ఇటీవల మృతి చెందగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారికు టుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఇక్కడ మాజీ సర్పంచ్ బండ రవి, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు కొండ రవీందర్, సదానందం, సాగర్‌లతో పాటు పలువురు ఉన్నారు.

పెద్దపల్లిరూరల్, మే 27: గొల్లపల్లిలో ఇటీవల గీత కార్మికుడు ముత్యం రాజయ్య గౌడ్ మృతి చెందగా, ఆ కుటుంబాన్ని జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సోమవారం పరామర్శించారు. రాజయ్యగౌడ్ చిత్రపటంపై పూలు వేసి నివాళులర్పించారు.

బీసీజీ టీకాపై వైద్య సిబ్బందికి అవగాహన

సమావేశంలో జిల్లా ఆరోగ్యశాఖఅధికారులు

జ్యోతినగర్, మే 27: జిల్లాలో పెద్దలందరి ఆరోగ్య సంరక్షణకు బీసీజీ టీకా అందించేందుకు వైద్య సిబ్బంది సిద్ధం కావాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్ సూచించారు. పెద్దలకు టీబీ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహణపై ఎన్టీపీసీ ఈడీసీ మిలీనియం హాలులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆశ, నోడల్, టీటీ నోడల్ పర్సన్ ఆఫీసర్లకు సోమవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని పెద్దలకు ఉచితంగా బీసీజీ వ్యాక్సినేషన్ చేసేందుకు వీలుగా అవసరమైన కార్యాచరణ సాగుతోందన్నారు. ఎవరెవరికి ఇవ్వాలనేది ఇంటింటా సర్వే ఆధారంగా గుర్తించినట్లు తెలిపారు. శిక్షణ అనంతరం ప్రాథమికంగా బీసీజీ వాక్సిన్‌కు ఇంటింటా సర్వే ఆధారంగా గుర్తించామన్నారు. ఇక్కడ జిల్లా ఆరోగ్య ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి కృపాబాయి, డాక్టర్ సుధాకర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

శ్రీనివాస్‌రెడ్డికి కన్నీటి వీడ్కోలు

పెద్దపల్లి టౌన్, మే 27: పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డు కౌన్సిలర్ కొంతం శ్రీనివాస్‌రెడ్డి (55) గుండెపోటుతో చనిపోగా, సోమవారం మృతదేహం శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి చేరింది. కాలనీవాసులు , అభిమానులు, స్నేహితులు పెద్ద ఎత్తున తరలివచ్చి కన్నీటి పర్యంతమయ్యారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మృతదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. సోమవారం రాత్రి కుటుంబ సభ్యులు, అభిమానులు, మహిళలు, స్నేహితులు, ప్రజలు బీజేపీ పార్టీ కార్యకర్తల మధ్య అంతిమ యాత్ర సాగింది. అశ్రు నయనాలతో బీజేపీ 4వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డికి కన్నీటి వీడ్కోలు పలికారు.

విజయవంతం చేయండి

జ్యోతినగర్, మేచ 27: ఆరు నెలలుగా పాలస్తీపై ఇజ్రాయెల్ చేస్తున్న పాశవిక దాడులను ఆపాలని, ఇజ్రాయెల్‌కి భారత్ నుంచి ఆయుధల సరఫరా నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ, పీవైఎల్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 29న జరిగే సదస్సును విజయవంతం చేయాలని పీవైఎల్ రాష్ట్ర నాయ కులు ఆరుముళ్ల తిరుపతి, జిల్లా అధ్యక్షుడు కాసిపేట ధర్మేందర్ పేర్కొన్నారు. సోమవారం ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టీయూ కార్యాల యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇక్కడ సీపీఐ ఎంఎల్ న్యూడెమెక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్, పీవైఎల్, పీడీఎస్యూ నాయకులు బొంతు ఆనంద్, సుధాకర్, సతీశ్, ఈదునూరి బాబు, తదితరులు ఉన్నారు.

ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

పాలకుర్తి, మే 27: ఈసాల తక్కళ్లపల్లిలో ఉపాధి హామీ కూలీలలు దాదాపు 500మందికి బీఆర్ఎస్ నాయకులు,గౌడ సంఘంనాయకులు మజ్జిగ ప్యాకెట్‌లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ముల్కల కొమురయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

వడదెబ్బతో వృద్ధుడి మృతి

ధర్మారం,మే27: కొత్తూరు గ్రామానికి చెందిన బట్టు నర్సయ్య (70) అనే వృద్ధుడు సోమవారం వడదెబ్బతో దుర్మరణం పాలయ్యాడు.గ్రామస్తుల కథనం ప్రకారం... బట్టు మధురమ్మ, నర్సయ్య దంపతులకు కొడుకు,కూతురు సంతానం. వారిలో కూతురుకు వివాహం కాగా వారి కొడుకు కిడ్నీలు ఫెయిల్ కావటంతో గత కొన్ని సంవత్సరాల క్రితం మరణించాడు.దీంతో వృద్ధులైన భార్యభర్తలు వారి ఇంటిలో నివాసం ఉంటున్నారు. కాగా నర్సయ్య ధర్మారం మండల కేంద్రానికి వచ్చి వడదెబ్బకు గురై రోడ్డు పక్కన పడిపోయి అక్కడికక్కడే మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు.దీంతో పోస్టు మార్టం కోసం నర్సయ్య మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

హుండీ లెక్కింపు

ధర్మారం,మే27: మండలంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి జాతర ద్వారా రూ. 9.85 లక్షల ఆదాయం సమకూరింది. ఈవో కాంతారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తలు,అర్చకులు, ఆలయ ధర్మకర్తల సమక్షంలో ఆదివారం ఆలయం ఆవరణలో జాతర ద్వారా వచ్చిన ఆదాయాన్ని లెక్కించారు. హుండీల ద్వారా రూ.5. 60,022, దుకాణా ల నిర్వహణకు టెండర్ల ద్వారా రూ.3,50 లక్షలు ,జాతర రోజున టికెట్ల ద్వారా రూ.75,440 వచ్చినట్లు ఆలయ ఈవో తెలిపారు.

జీడీకే-1వ గనిలో తనిఖీ

గోదావరిఖని,మే 27: డీడీఎంఎస్ బీ వెంకన్న ఆర్జీ-1 పరిధిలోని జీడీకే-1,3 గనిని సోమవారం తనిఖీ చేశారు. గని ఉపరితల ప్రాంతాలు, గోదావరి మానిటరింగ్ స్టేషన్, రికార్డులు తనిఖీ చేశారు. రుతు పవనాల ముందు సన్నాహక పనులనుకు సం బంధించి ప్రణాళికలు, ముంపునకు గుర య్యే అవకాశం ఉన్న ఏరియాలో జాగ్రత్తలు సూచించారు. గని ఏజెంట్ సైదులు, ఏఎస్‌వో బైద్య, పీఈ శేఖర్, వీఓ శ్రీను, సురేశ్, శ్రీనివాస్,కమలాకర్ ఉన్నారు.

60 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మంథని, మే27: మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపూర్‌లో వేర్వేరు చోట్ల అక్రమంగా నిల్వ ఉంచిన దాదాపు 60 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మంథని పోలీస్ స్టేషన్ పరిధి చుట్టు పక్కల ప్రాంతాల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. మంథని పట్టణంలోని ఓ ఇంట్లో నుంచి ట్రాలీ ద్వారా పీడీఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్నారని అందిన సమాచారం మేరకు తనిఖీ చేశామని పేర్కొనారు. ట్రాలీలో సుమారు 40 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ ఉండగా, అవి రైస్ సయ్యద్ అస్లాంకి చెందినదిగా గుర్తించామని వివరించారు. గంగాపూర్‌లోని మరో గుడిసెలో 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకొని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రెండు ప్రాంతాల్లో పట్టుకొన్న 60 క్వింటాళ్ల రేషన్ రైస్, ట్రాలీని తదుపరి విచారణకు మంథని పోలీస్ స్టేషన్‌లో అప్పగించామని తెలిపారు.

సంతాప సభ...

పెద్దపల్లి, మే27: పెద్దపల్లి 4వ వార్డు కౌన్సిలర్ కొంతం శ్రీనివాస్ ఆదివారం గుండెపోటుతో మృతి చెందగా, సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సంతాప సభా నిర్వహించారు. శ్రీనివాస్ రెడ్డికి చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజాలి ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమత రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇండ్ల కూల్చివేత ఘటనపై కలెక్టర్‌కు ఫిర్యాదు

రామగిరి, మే 27: మండలంలోని నాగెపల్లి ప్రధాన చౌరస్తా వద్ద ముందస్తు సమాచారం లేకుండా పోలీస్ బలగాలతో ఇండ్లు అక్రమంగా కూల్చిన ఘటనపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ సోమవారం తెలిపారు. రోడ్ల వెడల్పును అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నాయకుడినైన తనపై రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా కనీసం మార్కింగ్ ఇవ్వకుండా, నోటీసు ఇవ్వకుండా ఏలాంటి సమాచారం లేకుండా ప్రొక్లెయిన్‌తో ఇండ్లను కూల్చివేశారని పేర్కొన్నారు. మార్కింగ్ ఇస్తే తామే స్వచ్ఛందంగా తొలగిస్తామని చెప్పినా వినకుండా పోలీసులు దౌర్జన్యం చేశారని, రక్షణ కోరినా అధికారులు లేకుండా ఎలా కూలుస్తారని పోలీసులను అడిగినా తమను గెంటేసి ఇండ్లు కూల్చారని తెలిపారు. ఈ విషయమై కలెక్టర్‌తోపాటు మానవ హక్కుల సంఘం, లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తామని, హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట రత్నాపూర్ ఎంపీటీసీ ధర్మల రాజ సంపత్, కాపురవేన భాస్కర్ ఉన్నారు.

గుట్కా అమ్మితే చర్యలు తప్పవు

పెద్దపల్లి టౌన్, మే 27: రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిషేధిత గుట్కాలు, పొగాకు ఉత్పత్తులు, కైనీ గుట్కాలు అమ్మిన, కొనుగోలు చేసినా చర్యలు తప్పవని పెద్దపల్లి ఏఎస్ఐ రామస్వామి అన్నారు. సోమవారం పట్టణంలోని రాజీవ్ రహదారి లోని ఖాజా కిరాణం, మసూద్ కిరాణం, సాగర్ రోడ్, కోటి ఏరియాల్లోని దుకణ సముదాయాల్లో నిషేధిత అంబార్, కైనీ గుట్కాలు అమ్ముతున్నారనే సమాచారం మేరకు పెద్దపల్లి పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీనిలు చేశామని పెద్దపల్లి ఏఎస్ఐ రామస్వామి తెలిపారు. పట్టణంలో సాగర్‌రోడ్డ్, కోటి కాంప్లెక్స్, రాజీవ్ రహదారి పక్కనగల కిరాణ దుకాణాల్లో తనిఖీలు చేశామని, కిరాణ దుకాణాల్లో నిషేధిత గుట్కాలు, కైనీ గుట్కాలు, అంబార్ లాంటి వస్తువులు దొరికాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నింబంధలన మేరకు తనిఖీలు చేపట్టామని తెలిపారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు

జూలపల్లి, మే 27 : జూలపల్లిలోని ప్రభుత్వ బాలుర